# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 2 | సంచిక: 274 | పేజీలు: 5 | వెల: రూ.3/- | గురువారం 9 జనవరి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# తిరుపతిలో తొక్కిసలాట

## ఆరుగురు మృతి.. పలువురు అస్వస్థత

## బిఆర్ నాయుడు మాటలలో దీని వెనక వ్యూహాత్మక కుట్ర



తిరుపతి, జనవరి 8 (ప్రభాత ఉదయం): తిరుపతిలో వైకుంఠద్వార సర్వదర్శన టోకెన్ల జారీలో అపశ్రుతి చోటు చేసుకుంది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద తోపులాట జరిగింది. తిరుపతిలోని మూడు ప్రాంతాల్లో భక్తుల మధ్య తోపులాట చోటు చేసుకోగా, శ్రీనివాసం వద్ద తమిళనాడు సేలంకు చెందిన భక్తురాలు మృతి చెందారు. బైరాగిపట్టెడ రామానాయుడు స్కూల్ వద్ద ఉన్న కేంద్రంలో జరిగిన తోపులాటలో నలుగురు అస్వస్థతకు గురయ్యారు. అస్వస్థతకు గురైన వారిని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందారు. స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరో ఇద్దరు భక్తులు మృతి చెందారు. మొత్తంగా తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందారు. అదే విధంగా సత్యనారాయణపురంలోని టోకెన్ల జారీ కేంద్రం వద్ద సైతం తోపులాట చోటు చేసుకుంది. మొత్తంగా అస్వస్థతకు గురై రుయా ఆస్పత్రిలో 20 మంది, స్విమ్స్‌లో 9 మంది చేరారు.

**భక్తుల రద్దీతో టీటీడీ నిర్ణయంలో మార్పు:** భక్తుల రద్దీతో టీటీడీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. తక్షణమే టోకెన్ల జారీకి నిర్ణయించారు. భక్తులు భారీగా తరలిరావడంతో టోకెన్ల జారీ ప్రారంభించామని టీటీడీ ఈవో అన్నారు.భక్తుల రద్దీని అదుపు చేసేందుకు అధికారులు శ్రమిస్తున్నారు. అన్ని కేంద్రాల వద్దకు అదనపు బలగాలను తరలించారు.

**ఏర్పాట్లు సరిగా చేయలేదని భక్తుల ఆగ్రహం:** కాగా వైకుంఠద్వార సర్వదర్శన టోకెన్ల కోసం భక్తులు రోడ్లపై గుమికూడకుండా సిబ్బంది పార్కులో ఉంచారు. పద్మావతి పార్కు నుంచి భక్తులను క్యూలైన్లలోకి వదిలారు. భక్తులను క్యూలైన్లలోకి వదిలే సమయంలో ఒక్కసారిగా తోపులాట చోటు చేసుకుంది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయకపోవడంతో తోపులాట జరిగింది. టోకెన్ల జారీ కేంద్రాల వద్ద ఏర్పాట్లు సరిగా చేయలేదని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద షెడ్లు వేసి భక్తులను ఉంచారు.

**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి:** తిరుపతి తోపులాటలో భక్తుల మృతిపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తిరుపతి ఘటన తీవ్రంగా కలిచివేసిందన్న సీఎం చంద్రబాబు, టీటీడీ అధికారులతో మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకుంటున్నారు. అస్వస్థతకు గురైన వారికి మెరుగైన ..మిగతా 2లో



### ఫార్ములా ఈ-కార్ రేసు కేసు

# ఏసీబీ దూకుడు

## నిధుల విడుదలపై అరవింద్ కుమార్‌కు ప్రశ్నలు

## ఇడి విచారణలో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎన్ఎల్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 8 (ప్రభాత ఉదయం): ఫార్ములా ఈ కార్ రేసు కేసు దర్యాప్తులో ఏసీబీ దూకుడు పెంచింది. ఈ కేసులో నోటీసులు అందుకున్న అప్పటి పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ బుధవారం ఉదయం ఏసీబీ విచారణకు వచ్చారు. దాదాపు మూడు గంటలుగా అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నించింది. ముగ్గురు ఏసీబీ అధికారుల బృందం.. ఫార్ములా ఈ కార్ రేసులో నిధుల మళ్లింపుకు సంబంధించే ఏసీబీ ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలుస్తోంది. రూ.55 కోట్ల నిధులను విదేశీ కంపెనీకి హెచ్ఎండీఏ చెల్లించిన నేపథ్యంలో ఇదే విషయంపై ఏసీబీ అధికారులు ప్రశ్నించారని సమాచారం. రూ.55 కోట్లు ఎఫ్ఈవో సంస్థకు చెల్లించిన నేపథ్యంలో విదేశీ కంపెనీకి నగదు బదిలీ వెనుక ఉన్న అసలు కోణం ఏంటి.. ఇది ఎవరి నిర్ణయం... నగదు బదిలీకి ఆర్బీఐ అనుమతి ఉందా అంటూ అరవింద్ కుమార్‌కు ఏసీబీ వరుస ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. అలాగే ఈ ప్రశ్నలకు అరవింద్ కుమార్ కూడా కీలక సమాచారం చెప్పినట్లు సమాచారం. కేటీఆర్ ఆదేశాలు ఇవ్వడంతోనే నగదు రిలీజ్ చేశామని అరవింద్ కుమార్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అరవింద్ కుమార్ చెబుతున్న స్టేట్‌మెంట్‌ను ఏసీబీ రికార్డు చేస్తోంది.

55కోట్లు నిధుల విదేశీ అకౌంట్లు కు జమ చేయడం ఎవరి నిర్ణయం..ఆర్థిక శాఖ అనుమతులు లేకుండా ..మిగతా 2లో



## రోడ్డు ప్రమాద బాధితులకు

# నగదు రహిత చికిత్సలు

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన

2



### సంక్షేమ కార్యక్రమాలు

# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 8 (ప్రభాత ఉదయం): ఎన్నికల్లో సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలే ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బుధవారం గాంధీభవన్‌లో జరిగిన పీఏసీ సమావేశంలో సీఎం పాల్గొన్నారు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి, ఆయన మృతికి సంతాపం తెలపడంతో పాటు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవ తీర్మానం చేశామన్నారు. పాతబస్తీలో కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్‌కు మన్మోహన్ సింగ్ పేరు పెట్టామన్నారు. జనవరి 26వ తేదీ నుంచి రైతు భరోసాతో పాటు కొత్త రేషన్‌కార్డులు కూడా అందించబోతున్నామని చెప్పారు. వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు అందించబోతున్నామని తెలిపారు. రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీతో పాటు మొదటి ఏడాదిలోనే 55,143 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. తొలి ఏడాదిలోనే రూ.54 వేల కోట్లు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేశామని సీఎం తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు రూ.500కే సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని తెలిపారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబోతున్నందున ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

# కేసులు అసలు సమస్యే కాదు

## ఫార్ములా కేసులో పైసా అవినీతి జరగలేదు

## న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా

## రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి

## బీఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కేటీఆర్ పిలుపు



హైదరాబాద్, జనవరి 8 (ప్రభాత ఉదయం): కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు.. ఎవరికీ భయపడను' అని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరయ్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. ఫార్ములా ఈరేసు కేసు గురించి నేను చూసుకుంటాను. ఏసీబీ కేసు పెద్ద ..మిగతా 2లో

# వేడెక్కిన ఢిల్లీ ఎన్నికల ప్రచారం

## 25 లక్షల ఆరోగ్యబీమా ప్రకటించిన కాంగ్రెస్.. శీష్‌మహల్ విమర్శలపై ఆప్, బిజెపిల ఆందోళన



న్యూఢిల్లీ, జనవరి 8 (ప్రభాత ఉదయం): దేశ రాజధాని దిల్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన క్రమంలో కాంగ్రెస్ దిల్లీ వాసులకు హామీల వర్షం కురిపిస్తోంది. తాజాగా 'జీవన్ రక్ష యోజన' అనే పథకాన్ని కాంగ్రెస్ ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నేత, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ బుధవారం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. రాజస్థాన్‌లో తాము అధికారంలో ఉన్నప్పుడు ఇదే పథకాన్ని అమలుచేశామని గుర్తుచేశారు. ఎలాంటి షరతులు, పరిమితులు లేకుండా దీన్ని అమలుచేసినట్లు తెలిపారు. దిల్లీకి ఈ పథకం ఓ గేమ్‌ఛేంజర్ అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే 'ప్యారీ దీదీ యోజన' పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.ఇదిలాఉండగా.. దేశ రాజధాని దిల్లీలో జరిగే ఎన్నికలకు కేంద్ర ..మిగతా 2లో

# కాంగ్రెస్ అరాచకాలకు రోజులు దగ్గరపడ్డాయి



రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు

## ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ రౌడీ జానీ ఎండగడతాం.. బిజెపి సీనియర్ నాయకులు అంజన్ కుమార్ గౌడ్

గండిపేట్,జనవరి08(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయని తెలంగాణ రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు అంజన్ కుమార్ గౌడ్ అన్నారు.ప్రజలు బిజెపి పాలనను కోరుకుంటున్నారని అది ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు.బుధవారం నార్సింగి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు చిలుకూరి బీరప్ప బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొండ మహేష్ యాదవ్ లతో కలిసి బిజెపి ఆఫీస్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని నిరసిస్తూ నార్సింగి మున్సిపాలిటీలోని మంచిరేవుల ప్రధాన చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా రాస్తారోకో నిర్వహించారు.అనంతరం అంజన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజలు కాంగ్రెస్ను నమ్మే పరిస్థితులు లేవని అన్నారు.ఏడాది కాలంలోనే కాంగ్రెస్ బుద్ధేంటో అర్థమైందని అన్నారు.అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నాయకులకు కండ్లు నెత్తికెక్కాయని మండిపడ్డారు. ఇదే తరహాలో పాలను సాగిస్తే కాంగ్రెస్ నాయకులు ఎదురుదెబ్బ తినక తప్పదని అన్నారు.ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్కు గట్టి బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ,రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ ఇందిర,సీనియర్ నాయకులు దొరల కృష్ణ,రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మండే నాగేష్,నెల్లిపల్లి బుచ్చిరెడ్డి,రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఆలూరి జైపాల్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ భోగి గణేష్,నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి,ప్రశాంత్ నాయక్,నార్సింగ్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గోవింద్ గారి శివరాజ్,నరసయ్య చారి,శ్రీనివాస్ రెడ్డి,నార్సింగి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు నాగేష్,అరవింద్ బ్రహ్మచారి, చెన్నయ్య,కృష్ణ,నరేష్,అనిత తదితరులు పాల్గొన్నారు.




## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అనీమియా ముక్తభారత్ కార్యక్రమం

రాజేంద్రనగర్, జనవరి08(ప్రభాత ఉదయం) స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని అత్తాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో అనిమీయ ముక్తుభారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు త్రిశక్తి శాఖ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు కే.ప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వివేకానంద జయంతిని పురస్కరించుకొని అత్తాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుకుంటున్న 8,9,10 వ తరగతిలో విద్యార్థినులకు అనిమియా ముక్త భారత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పిల్లలకు పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి విద్యార్థికి నువ్వుల ఉండలు అందజేశారు.కాగా సుమారు 30 మంది విద్యార్థులకు రక్తహీనత ఉన్నట్లు కనుక్కున్నారు.వారికి ఐరన్ టాబ్లెట్లు,విటమిన్ టాబ్లెట్ త్రిశక్తి శాఖ వారు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి,కోశాధికారి వి.శ్రీధర్,తెలంగాణ ప్రాంత ఎన్విరాన్మెంటల్ కన్వీనర్ డాక్టర్ రఘు,సతీష్ కుమార్,రాథోడ్,మోటివేషనల్ స్పీకర్ శ్రీధర్,పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం రజియా బేగం,బయాలజీ టీచర్ రోజా,రాణి,తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల సంక్షేమమే ప్రధాన అజెండా

**నిరంతరం ప్రజల కోసం పరితపిస్తున్న కాంగ్రెస్**

**షాది ముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్,జనవరి08(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని అన్నారు.బుధవారం రాజేంద్రనగర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.షాదీ ముబారక్ 395,కళ్యాణ లక్ష్మి 87,మొత్తం 482 చెక్కులను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని అన్నారు.పేదింటి యువతుల వివాహానికి కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు ఎంతో లబ్ధి చేకూరుస్తాయని వివరించారు.ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.గత పాలకులు ఎవరు ఇంతగా ప్రజల కోసం పనిచేసిన దాఖలాలు లేవని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అందరి మన్ననలు పొందుతూ పాలనను కొనసాగిస్తుందని వివరించారు.ప్రతీ ఒక్కరికి ఆపద సమయంలో తమ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందన్నారు.అర్హులైన పేదలందరికీ ఆరుగ్యారెంటీలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన చేపట్టిందన్నారు.సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి పథకం ఒక వరమన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బొమ్మ రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, ధనంజయ,ఖలీల్,నాయకులు,సిబ్బంది ఉన్నారు.



స్థానికంగా ఉన్న సమస్యలను మహిళలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ తో కల శ్రీనివాస్ రెడ్డి

## ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**బృందావన్ కాలనీలో పర్యటించిన తోకల శ్రీనివాస్ రెడ్డి**

రాజేంద్రనగర్,జనవరి08(ప్రభాత ఉదయం) మైలార్దేవ్పల్లి డివిజన్లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం మైలార్ దేవ్పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో జలమండలి మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రధానంగా తాగునీరు,వీధి దీపాలు,రోడ్లు వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ మేరకు స్పందించిన ఆయన సత్వరమే పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి ఆదేశించారు.అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నామని అన్నారు.చేపట్టిన పనులకు నాణ్యతను తప్పనిసరి చేశామన్నారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటానన్నారు. ఇప్పటికే డివిజన్లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేశామని,మరిన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,తాగునీటి పైపులైన్ పనులను చేపట్టనున్నామని పేర్కొన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఎక్కడ నాణ్యత కొరవడిన చర్యలు చేపడుతున్నామని అన్నారు.కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జి.పాండు యాదవ్,రావుల భాస్కర్,రవి,శివరాజ్,దామాజీ మల్లికార్జున్, మంజునాథ్, మల్లేష్,దత్తు, శ్రీనివాస్, సూర్యకాంత్,రమేష్,తలారి చిన్న,ఎల్వి రెడ్డి,అనిల్,శంకర్ రెడ్డి,జయదేవ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## కేసులు అసలు సమస్యే కాదు

**మొదటి పేజీ తరువాయి...**

విషయం కాదు. నా కేసుల గురించి ఆందోళన, ఇబ్బంది లేదు' అని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. 2025లో బీఆర్ఎస్కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామన్నారు. ఈఏడాది పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాల్లోనే పార్టీ క్యాడర్కు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు జరుగుతోన్న మోసాన్ని ప్రజలకు వివరించాలని.. మొత్తంగా 30 శాతం రుణమాఫీ మాత్రమే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ'2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు ఢిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీష్రావు మాట్లాడుతూ.. ఆనాడు డైరీ ఆవిష్కరణలు ఉద్యమ కేంద్రాలుగా ఉండేవని... నేటి డైరీ ఆవిష్కరణ తిరిగి బీఆర్ఎస్ను అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సంవత్సర కాలంగా చేసింది ఎగవేతలు, కేసులే అని వ్యాఖ్యలు చేశారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. డైవర్షన్లు తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా వేస్తారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్లు పెంచిందన్నారు.ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెట్టి అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భూములకు ఆరులైన్ల రోడ్లు వేసుకుంటున్నారని.. అప్పులపై అసెంబ్లీలోనే ప్రభుత్వం నోరు మూయించామన్నారు. లగచర్ల రైతులకు అండగా కేటీఆర్ నిలబడ్డారని.. కేటీఆర్ ఉద్యమకారుడు, కార్యకర్తే అని తెలిపారు. ఆయనకు ఆపద వస్తే పార్టీ అంతా అండగా ఉండాలని కోరారు. కేటీఆర్పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దృష్టి మళ్లింపు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. ఢిల్లీకి కమీషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ... పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్పై అక్రమ కేసులు పెడుతున్నారని హరీశ్రావు అన్నారు

## వ్యవసాయ, అనుబంధ రంగాలలో పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు నాబార్డ్, బ్యాంకింగ్ వ్యవస్థలు రుణాలు: నాబార్డ్




సమావేశంలో మాట్లాడుతున్న నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ జాంరే



సమావేశంలో పాల్గొన్న బ్యాంకర్లు, ఔత్సాహికులు

### డిజిఎం శ్రీకాంత్ జామ్రే

వనపర్తి జిల్లా ప్రతినిధి(మోజర్ల), జనవరి 8(ప్రభాత ఉదయం) 18 నుండి 60 సంవత్సరాలు వయస్సు ఉండి నాణ్యమైన వ్యవసాయ, అనుబంధ రంగాలలో వ్యాపార అవకాశాలు ఉన్నవారికి, శ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు నాబార్డ్, బ్యాంకింగ్ వ్యవస్థలు లోన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ జాంరే అన్నారు. మంగళవారం పెద్దమందడి మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాల లో కళాశాల, నాబార్డ్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అగ్రి క్లినిక్, అగ్రి బిజినెస్ సెంటర్ పై సన్నైజేషన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గ్రామీణ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది అని, అందులో రైతుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలలో వ్యాపారాత్మక ధోరణిని పెంపొందించేందుకు నాబార్డ్ కృషి చేస్తుంది అన్నారు. బ్యాంకుల ఆర్థిక సహాయంతో రైతాంగం, ఉద్యాన, వ్యవసాయ రంగాలలో ఆసక్తి ఉన్నవారు, నిపుణుల ఎంటర్ప్రెన్యూర్షిప్ అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అగ్రి క్లినిక్, అగ్రీ బిజినెస్ సెంటర్ పథకం కింద ఇంటర్మీడియట్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు 45 రోజుల పాటు శిక్షణ ఇచ్చి, ఒక వ్యక్తికి 20 లక్షల వరకు, అలాగే ఐదుగురు ఉన్న గ్రూప్ కి కోటి రూపాయల వరకు ప్రాజెక్టు కాస్టు ఇవ్వనున్నట్టు తెలిపారు. జనరల్ కేటగిరీకి 30%, మహిళలు ఎస్సీ ఎస్టీలకు 44 శాతం సబ్సిడీ ఉన్నట్లు తెలిపారు. కోవిడ్ తర్వాత ఉద్యానరంగంలో ఎంటర్ప్రీనర్ షిప్ కి చాలా అవకాశాలు ఉన్నాయి అని ఉద్యాన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. హైడ్రోపోనిక్, విలువల జోడింపు, ఆర్గానిక్ ఫార్మింగ్, తేనె తయారీ, పుట్టగొడుగుల పెంపకం, ఔషధ, సుగంధ ద్రవ్యాల పెంపకం లో వ్యాపార అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సైదయ్య తెలిపారు.అర్హత, వ్యాపార అవకాశాలు ఉన్న ఎంటర్టైన్యూరర్స్ కి బ్యాంకులు లోన్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్టు వనపర్తి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే అన్నారు. నాబార్డ్ అమలు చేస్తున్న పథకాలలో గురించి మహబూబ్నగర్ క్లస్టర్ డీడీఎంలు షణ్ముఖ చారి, పి. మనోహర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధికారులు గోవింద నాయక్ తో పాటు వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, గద్వాల్, నారాయణపేట జిల్లాలోని అన్ని బ్యాంకుల రీజినల్ మేనేజర్స్, డిస్టిక్ లీడ్ మేనేజర్స్, బ్రాంచ్ మేనేజర్లు, అంకుర పరిశ్రమల అధికారులు,అగ్రికల్చర్ కాలేజ్, ఫిషరీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ లు, ఎఫ్ఈఓ లు, ప్రొఫెసర్లు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతులను అందజేస్తున్న శేరి సతీష్ రెడ్డి

## కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**చూపరులకు నయనానందాన్ని కలిగించిన ముగ్గులు**

కూకట్పల్లి,జనవరి 8 (ప్రభాత ఉదయం) సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం కేపీహెచ్బీ కల్చర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఫోర్త్ ఫేస్ షటిల్ కోర్టు గ్రౌండ్ లో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొనడానికి 120 మంది పేరు నమోదు చేసుకొని ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి 5000 రూపాయలు, రెండవ బహుమతి 4000 రూపాయలు, మూడో బహుమతి 3000 రూపాయలు, నాలుగో బహుమతి 2000 రూపాయలు, ఐదవ బహుమతి 1000 రూపాయలు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ లను అందించారు. సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని ముగ్గులు వేసిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బి సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంధ్య, రేష్మ, మాకదూమ్ బాయ్, నజీర్ బాయ్, దేవ సహాయం రవి, బిజెపి లక్ష్మి, బాబురావు, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు సుబ్బు, మనీ, ఆర్కే చౌదరి, కళ్యాణ్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్సలు

**న్యూఢిల్లీ, జనవరి 8 (ప్రభాత ఉదయం):** కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ. 1.50 లక్షలు ఈ పథకం ద్వారా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అయితే ఇది మొదటి ఏడు రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రమాద ఘటన జరిగిన 24 గంటల్లోగా పోలీసులకు సమాచారాన్ని అందిస్తేనే ఈ స్కీం ద్వారా నగదు రహిత చికిత్సను పొందొచ్చని గడ్కరీ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పారు. 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున ఎక్స్గ్రేషియాను అందిస్తామని గడ్కరీ తెలిపారు. పలు రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో కేంద్ర మంత్రి గడ్కరీ మంగళవారం సమావేశమయ్యారు. సమావేశం అనంతరం ఢిల్లీలోని భారత్ మండపంలో మీడియాతో మాట్లాడారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసిన యువజన కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయాలి

## ఆరంఘర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసిన బిజెపి నాయకులు

## బిజెపి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు



ఆరంఘర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న బిజెపి నాయకులు





రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో బిజెపి నాయకులు

రాజేంద్రనగర్, జనవరి 8(ప్రభాత ఉదయం) బిజెపి రాష్ట్ర కార్యాలయం పై దాడి చేసిన యువజన కాంగ్రెస్ నాయకులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు నాంపల్లిలోని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై కర్రలతో కోడిగుడ్లతో దాడి చేయడాని ఖండిస్తూ బరాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నామోని మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో అరాంఘర్ చౌరస్తా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నిరసన వ్యక్తం చేస్తున్న రాజేంద్రనగర్, మైలార్దేవ్ పల్లి, అత్తాపూర్ పోలీసులు భారతీయ జనతా పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఏ పార్టీ నాయకులైన ఏమైనా పొరపాటుగా మాట్లాడితే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై దాడి చేయడం హేయమైన చర్య పని ఖండించారు.ఏమైనా చర్య కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలో ఉన్నామని విర్రవీగుతూ కర్రలతో కోడిగుడ్లతో వీధి రౌడీల్లా ప్రవర్తించడానికి ఖండిస్తున్నామని మీరు రాష్ట్రంలో అధికారంలో ఉంటే మేము కేంద్రంలో అధికారంలో ఉన్నామని ఒక్కసారి గుర్తుంచుకోవాలని మీరు దాడి చేస్తే చూస్తూ ఊరుకోమని మేము దాడి చేయడం మొదలుపెడితే ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా రోడ్లపై తిరగలేరని హెచ్చరించారు. రాష్ట్ర పార్టీ కార్యాలయం పై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలను అరెస్టు చేసి జైల్లో పెట్టాలని లేనిచో భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్ మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి ఎం కొమురయ్య, రైల్వే బోర్డు సభ్యులు, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు జోగి రవి, ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు అడికె రాజు, బిజెపి నాయకులు జయనంద్ రెడ్డి, యన్. జగన్, ఎస్ విజయ్ కుమార్, ఎస్ వెంకటేష్, జి బాబురావు అడికె జనార్ధన్, నవారు మురళీధర్ రెడ్డి రావుల భాస్కర్ హరికిషన్ జి సోల్కర్ రెడ్డి, రావుల జగన్, జి మోహన్, వెంకట్ రెడ్డి విజయ్ మనోజ్ తివారి రాజు నాయక్, జి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాజేంద్రనగర్ మండల శాఖ రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, జనవరి8(ప్రభాత ఉదయం) : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాజేంద్రనగర్ మండల శాఖ ఆద్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మైలార్దేవుపల్లిలోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఈ సందర్భంగా పీహెచ్ డి పూర్తి చేసిన శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ టీచర్ సలోమీ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పుట్ట పాక ప్రవీణ్ కుమార్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎ.వి సుదాకర్, మండల అధ్యక్షులు బాలకృష్ణ. ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, నాయకులు సుష్మ, మాధవి, స్నేహలత, తదితరులు పాల్గొన్నారు.



స్వయం పాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

# రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం

బుద్వేల్, జనవరి8(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులచే స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ప్రధానోపాధ్యాయురాలిగా రమ్యశ్రీ, ఎంఈఓగా లక్ష్మణ్, డీఈఓ గా జి.నందిని, కలెక్టర్ గా గౌతమీ, ఆర్జేడీగా డి.శివరాం లు వ్యవహరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఎం.సుగుణారెడ్డి మాట్లాడుతూ, ఉ పాధ్యాయ వృత్తిలో ఉన్న కష్టాలను ఈ రోజు స్వయం పాలన చేసుకున్న విద్యార్థులు గుర్తించార న్నారు. వారు ఉపాధ్యాయులు చెప్పినట్లు నడుచుకున్నప్పుడు మంచి భవిష్యత్తు కలిగి ఉం టారన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలని కలసి మెలసి ఉండాలని, అప్పుడే వసుధైక కుటుంబంగా పాఠశాలలు విలసిల్లుతున్నాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి కార్యదర్శి జి. చంద్రశేఖర్ రెడ్డిని కలసి ఉద్యోగుల ఒక రోజు వేతనాన్ని అందచేస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

# వరద బాధితుల సహాయార్థం ఒక రోజు వేతనం అందజేసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగులు

బుద్వేల్, జనవరి8(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య బుధవారం ముఖ్య మంత్రి కార్యదర్శి జి.చంద్రశేఖర్ రెడ్డిని సచివాలయంలో కలిశారు. తెలంగాణ లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, సంబవించిన వరదల వల్ల నష్టపోయిన వారిని ఆదుకోవడానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర సిబ్బంది నుంచి సేకరించిన ఒక రోజు వేతనం రూ.63,80,138 లను జి.చంద్రశేఖర్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కార్యదర్శి జి.చంద్రశేఖర్ రెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, ఉద్యోగులను అభినం దించారు.

# వివాహం అయిన 21 రోజులకే ఓ యువకుడు ఆత్మహత్య



అత్మ హత్య చేసుకున్న ఈ రాకేష్ గౌడ్

బుద్వేల్, జనవరి8 (ప్రభాత ఉదయం): వివాహం అయిన 21 రోజులకే ఓ సాఫ్ట్వేర్ ఇంజనీర్ తాను అద్దెకుంటున్న ఇంట్లో ప్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. కర్నూల్ కు చెందిన ఈ శ్రీనివాస్ కుమారుడు ఈ రాకేశ్ గౌడ్ (34) కు 2024 డిసెంబరు 12న వివాహం జరిగింది. భార్యభర్తలు ఇద్దరు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు. ఇరువురు వచ్చి హైదర్‌రీడ లో అద్దెకుంటున్నారు. మంగళవారం ఉదయం భార్య డ్యూటీకి వెళ్లగా రాకేశ్ గౌడ్ ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. మద్యాహ్నం భార్య తో రెండు సార్లు ఫోన్లో కూడా మాట్లాడాడు. రాత్రి డ్యూటీ నుంచి ఇంటికి వచ్చిన భార్యకు భర్త రాకేశ్ గౌడ్ ప్యాన్కు చీరతో ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే భార్య కుటుంబ సభ్యులకు, రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చింది. కేసు నమోదు చేసుకున్న ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుని తండ్రి ఈ శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోసుమార్గం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# అంగరంగ వైభవంగా దినాకర్-లిల్లీ గ్రేస్‌ల వివాహ మహోత్సవం



దినాకర్ - లిల్లీ గ్రేస్‌లకు ఫోటోను బహుకరిస్తున్న పాస్టరమ్మలు

బుద్వేల్, జనవరి 8 (ప్రభాత ఉదయం): ప్రేమావతి పేట్ వాస్తవ్యులు సిహెచ్ లీనా కుమారి, సీహెచ్ దేవదాస్ (లేట్) ల కుమారుడు సీహెచ్ దినాకర్ వివాహము బుధవారం షాద్ నగర్ చౌదూర్ వాస్తవ్యులు కావలి సత్యమ్మ , ఇమ్మానుయేల్ ల ఏకైక పుత్రిక లిల్లీ గ్రేస్ తో షాద్ నగర్ లోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. గుడివాడకు చెందిన జిపిటిఎస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ సజ్జ బర్న భాస్ , హైదరాబాద్ లోని హైదర్షాకోట్ హిమగిరి నగర్ లో గల గుమ్మల జాషువా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మల్లా వివాహాన్ని జరిపించారు. వివాహ వేడుకల్లో దైవ సేవకులు కూకట్ పల్లి ఎక్లేసియా మిషన్ కు చెందిన రెవరెండ్ దానియేలు జనగాం, శంషాబాద్ బేతని ఎంబీ చర్చ్ పాస్టర్ రెవరెండ్ ఎస్ సామ్యూల్ ప్రసాద్, కాటేదాన్ షాలేం ప్రేయర్ చర్చ్ కు చెందిన రెవరెండ్ సురేష్, తాండూర్ మెథడిస్ట్ చర్చి కు చెందిన రెవరెండ్ కె.జనార్ధన్, ఉప్పర్ పల్లి రాక్ చర్చ్ కు చెందిన రెవరెండ్ కె.సుందర్ పాల్ తో పాటు సుమారు 100 మంది దైవ సేవకులు, దైవ సేవకురాళ్ళు వివాహ వేడుకల కు హాజరయ్యారు.



వివాహ వేడుకలో దినాకర్ - లిల్లీ గ్రేస్

### కుటుంబ సభ్యులు, బంధువులతో కలకలలాడిన పెళ్లి మండపం :

కుటుంబ సభ్యులు, బంధువులతో రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ కళకళలాడింది. వేలాదిమంది పెళ్లి వేడుకలో పాల్గొన్నారు.

# తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి



కొండకళ్ళ నాగేందర్ రెడ్డి ని పరమార్శిస్తున్న ఎంపీ అనీల్ కుమార్ యాదవ్

బుద్వేల్, జనవరి8(ప్రభాత ఉదయం) : పార్టీ కోసం పనిచేసే తమకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండకళ్ల నాగేందర్రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక వాద్రా పై బీజేపీ మాజీ ఎంపీ రమేశ్ బిధూరి అనుచిత వాఖ్యలు చేయడాన్ని నిరసిస్తు యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో మంగళవారం బీజేపీ కేంద్ర కార్యాలయం ముందు నిరసనకు దిగగా తనతో పాటు మరికొందరిపై దాడిచేసిన బీజేపీ నాయకులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సంఘటనలో తమ పై కేసులు పెట్టగా పార్టీ నాయకులు తమకు అండగా ఉండి బెయిల్ మంజూరు అయ్యేలా చూసారని వారందరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద నిరసనకు దిగిన తనతో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు నికేశ్, సికిందర్ రెడ్డి, చందు యాదవ్, భాస్కర్, సాయి, గోపాలక్రిష్ణ లపై కేసులు నమోదు చేసి అబిడ్స్ పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. అరెస్ట్ అయిన నాయకులందరికి కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులతో కలసి సహకరించిన తెలం గాణ రాష్ట్ర స్పోర్ట్స్ అకాడమీ ఛైర్మన్ శివసేనారెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డి, ప్రణాళిక సంఘు 0 ఉపాద్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డితో పాటు సహకరించిన నాయకులందరికి దన్యవాదాలు తెలి పారు. తాము శాంతియుతంగా నిరసన చేపడుతుండగా, తమపై బీజేపీ నాయకులు కర్రలతో దాడి చేశారని, తిరిగి తమపైనే కేసులు నమోదు చేశారన్నారు.



రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి

# రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఆకస్మిక తనిఖీలు

బుద్వేల్, జనవరి8(ప్రభాత ఉదయం): సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి బుధవారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు. ఉదయం 11 గం టలకు పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఆయన గంట సేపు స్టేషన్ లో ఉండి ఫైళ్లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో ఎన్ని కేసులు వచ్చాయి.. ఎన్ని పరిష్కారం అయ్యాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించినట్లు సమాచారం. సీపీ పోలీస్ స్టేషన్ కు వచ్చిన సమయంలో రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో లు ఉన్నారు. ఈ విషయమై రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో ను వివరాలు తెలుసుకోవడానికి సంప్రదించగా సాధారణ విజిట్ అని తెలిపారు.

# వైకుంఠ ఏకదశికి దేవాలయాలు ముస్తాబు



హరి హర క్షేత్రంలో కొలువు తీరిన శ్రీ వేంకటేశ్వర స్వామీ

బుద్వేల్, జనవరి8(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని హరి హర క్షేత్రం లో ఈ నెల 10వ తేదీన వైకుంఠ ముక్కోటి ఏకదశి సందర్భంగా ఉత్తర వైకుంఠ ద్వారం నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామీ దర్శనం ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు అనంతాచార్యులు తెలిపారు. ఈ నెల 10వ తేదీన ఉదయం 5గంటలకు సుప్రభాతం, పల్లకి సేవ అనంతరం కలియుగ ప్రత్యక్ష దైవం వైకుంఠనాథుడు శ్రీ హరి వెంకటేశ్వర స్వామీ దర్శనం ఉంటుందన్నారు. రాజేంద్రనగర్ చుట్టు పక్కల ప్రాంతాలలో ఉన్న దేవాలయాలలో ఉత్తర ద్వారం ఉన్న దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయం ఒక్కటే అని గుర్తు చేశారు. అందుకే వేల సంఖ్యలో భక్తులు వైకుంఠ ఏకదశి రోజున దేవాలయానికి వచ్చి స్వామీ వారిని దర్శించుకుంటారన్నారు. వైకుంఠ ఏకదశి సందర్భంగా దేవాలయాన్ని అన్ని విదాలుగా ముస్తాబు చేయడం జరిగిందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు.

### చైతన్య విలాస్ కాలనీ రామాలయంలో....

హైదర్ గూడ చైతన్య విలాస్ రామాలయంలో సైతం వైకుంఠ ఏకదశి సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా స్వామీ వారి దర్శనం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు మురళీ, మహేశ్ లు ఓ ప్రకటనలో తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామీ వారి కృపకు పాత్రులు కావాలన్నారు. వైకుంఠ ఏకదశి సందర్భంగా దేవాలయంకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి8(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సమైక్య సభ్యురాలు ధరూర్ మండల పరిధిలోని రేవుల పల్లి గ్రామానికి చెందిన తెలుగు విజయలక్ష్మి అనే లబ్దిదారికి మంజూరైన సంచార చేపల విక్రయ వాహనాన్ని బుధవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అందజేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రూ. 10 లక్షల విలువ గల ఈ వాహనాలను కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య యోజన పథకం తో అనుసంధానం చేసి.. 60 శాతం సబ్సిడీతో నాలుగు లక్షల రూపాయలకే మహిళా సంఘాలకు కేటాయించిందన్నారు. ఈ నాలుగు లక్షల రూపాయలను సైతం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణాలను ఇవ్వనున్నట్లు ఇప్పటికే, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా బజార్ లను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల ఉత్పత్తులను విక్రయించేలా ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు.సంచార చేపల విక్రయ వాహనాలను పచ్చి చేపలతో పాటు చేపల వంటకాలను విక్రయించేలా సంచార చేపల విక్రయ వాహనాలు తయారు చేశారన్నారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ నల్ల హనుమంతు, మాజీ ఎంపీపీ విజయ్, కౌన్సిలర్ శ్రీను, నాయకులు గోవిందు, ధర్మ నాయుడు, భగీరథ వంశీ, కొత్త గణేష్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సంగీత, జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# లంగాడి క్రీడాకారులకు శిక్షణ పూర్తి..

### యూనిఫాంలు అందజేసిన రవి బ్రిలియంట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న

రాజేంద్రనగర్,జనవరి08(ప్రభాత ఉదయం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ వేదికగా జరగబోయే లంగాడీ ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటడం ఖాయమని రవిస్ బ్రిలియంట్ హైస్కూల్ ప్రిన్సిపల్ స్వప్న అన్నారు.లంగాడి పోటీల నేపథ్యంలో ఛాంపియన్షిప్ లో పాల్గొని తెలంగాణ క్రీడా జట్టుకు బ్రిలియంట్ హైస్కూల్ ఆధ్వర్యంలో అందిస్తున్న శిక్షణ బుధవారంతో ముగిసింది.ఈ సందర్భంగా క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...గత ఐదు రోజులుగా తెలంగాణ క్రీడాకారులకు రవి బ్రిలియంట్ హైస్కూల్ చొరవతో శిక్షణను అందించినట్లు వివరించారు. క్రీడాకారులు తెలంగాణ తరఫున బాగా ఆడి విజయం సాధించి తిరిగి రావాలని అన్నారు. అనంతరం లంగాడి ప్రధాన కార్యదర్శి మైలారం ప్రభాకర్ మాట్లాడుతూ...శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు.ఈ నెల 9 నుంచి 12వ తేదీలో విజయవాడలో జరిగే జూనియర్ నేషనల్ లో బాలబాలికల జట్లు మంచి ప్రతిభను కనబరిచి విజయం సాధించి తిరిగి రావాలని ఆకాంక్షించారు. బాలుర జట్టు నుంచి సాయిరాం(కెప్టెన్),సుమిత్, కార్తీక్, హైమద్ (హైదరాబాద్), కిరణ్, అజయ్ (నాగర్ కర్నూల్) విఘ్నేష్, శివ, ప్రసాద్, ఇస్మాయిల్, అరవింద్ (రంగారెడ్డి) భారత్,నితీశ్ (నల్గొండ),హర్ష(మెదక్),కోచ్ నరసింహ, మనోజ్, బాలికల జట్టు వివరాలు తేజస్విని (కెప్టెన్) ఆకృతి,ఆరాధ్య, జన్నత్, హనీ (హైదరాబాద్), భార్గవి,దివ్య శ్రీ,నందిని,దుర్గ మని, దేవిశ్రీ (రంగారెడ్డి),మహేశ్వరి,శివాని, నందిత (మెదక్), శివాని, నిఖిత (నాగర్ కర్నూల్) కోచ్-మహేశ్వరి రవీందర్ పాల్గొంటున్నట్లు తెలిపారు.


సందర్శకులకు ప్రాజెక్ట్ పై వివరిస్తున్న విద్యార్థిని

# రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ జిల్లా విద్యార్థుల ప్రాజెక్టులు భేష్


గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి8(ప్రభాత ఉదయం)మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్ సమీపంలో ఉన్న ఎస్‌వీకేఎం స్కూల్‌లో రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ రెండో రోజు బుధవారం కొనసాగింది. సైన్స్ ఫేర్‌కు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి విద్యార్థులతో పాటు గద్వాల జిల్లా విద్యార్థులు హాజరై ప్రాజెక్టులను ప్రదర్శించారు. చైల్డ్ సైంటిస్టులు ప్రదర్శించిన ప్రాజెక్టులు అబ్బురపరిచాయి. ఏడు విభాగాల్లో ప్రదర్శించిన ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను చైల్డ్ సైంటిస్టులు తోటి స్టూడెంట్లకు వివరిస్తూ అవగాహన కల్పించారు. వీటిని చూసేందుకు ఉదయం 10 గంటల నుంచే జిల్లాలోని ఆయా స్కూల్స్ కు చెందిన స్టూడెంట్లకు స్టాల్స్ వద్దకు చేరుకొని వాటిని పరిశీలించారు. అనంతరం వాటి పని తీరు గురించి తెలుసుకున్నారు. ప్రాజెక్టుల్లో కొన్ని ప్రదర్శనలను చూపరులను ఆలోచింపజేశాయి.



# ఆశలకు ఫిక్స్ వేతనం నిర్ణయించాలి

### తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి జె భాగ్య ఈ

కొత్తకోట, జనవరి 8(ప్రభాత ఉదయం) ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశలకు రాష్ట్ర ప్రభుత్వం 18000, ఫిక్స్ వేతన నిర్ణయించి ఆశలకు ఇవ్వాలని తెలంగాణఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి జె భాగ్య ఈ సందర్భంగా ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. బుధవారం కొత్తకోట మండలం కేంద్రంలో ని ప్రభుత్వ డాక్టర్ ఆసియాకు ఆశల సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఏ. ఎన్.ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏ. ఎన్.ఎం పోస్టులో ప్రమోషన్ సౌకర్యం కల్పించి, వెయిటేజ్ మార్కులు వెంటనే నిర్ణయించాలని ఆమె డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆశలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు, ఆశలు మరణిస్తే మట్టి ఖర్చులు 50 వేలు, ఇవ్వాలని ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలి కోరారు. డిసెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ఏ.ఎన్.సి.పి.ఎన్.సి తదితర టార్గెట్లను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలి పారితోషకాలలో సగం పెన్షన్ నిర్ణయించాలి ఆశలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని ఆరు నెలలు మెడికల్ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పలు సమస్యల పరిష్కారం కోసం జనవరి 10న స్థానిక ఎమ్మెల్యే ఇంటిదగ్గర ధర్నా చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు ప్రమీల, నందకిషోర్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్,ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు మంజుల, పుష్ప, అర్చన, చంద్రకళ, కాంచన, వెంకటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# నేడు కిస్మత్‌పూర్‌లో విద్యుత్ సరఫరాల అంతరాయం

బండ్లగూడ, జనవరి 8(ప్రభాత ఉదయం) కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిర్వహణ నిమిత్తం గురువారం విద్యుత్తు సరఫరా లో అంతరాయం ఉ ంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. డాన్ బోస్కో విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మీ చల్ కాలనీ, వినాయక్ నగర్, డిడి కాలనీ, కాళీ మందిర్, ఎన్ ఎఫ్ సి కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్, అరుణోదయ నగర్, సంధ్యా నగర్, జి ఆర్ నగర్, మాచాన్ పల్లి ఎంక్లేవ్, ప్రాంతాలలో గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ సరఫరా అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రమేష్ భిధురిని బిజెపి నుంచి సస్పెండ్ చేయాలి



రాజేంద్రనగర్, జనవరి 8(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పార్టీ వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భిధురి ని తక్షణమే బిజెపి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొండకల్ల నాగేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. , శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొండకల్ల నాగేందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు నికేష్ ,అసెంబ్లీ అధ్యక్షులు సికిందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు చందు యాదవ్ , భాస్కర్ , సాయి , గోపాలకృష్ణ ,వీరిని అరెస్టు చేసి ఆబిడ్స్ పిఎస్ లో పెట్టగా వారికి నాంపల్లి కోర్టులో బుధవారం సాయంత్రం బెయిల్ మంజూరు చేసింది.అరెస్ట్ అయిన నాయకులని ప్రత్యేకంగా వారికి అన్ని విధాలుగా తోడుంటూ ప్రోత్సహించి వారికి లీగల్ సెల్ టీం తో బెయిల్ మంజూరు అయ్యేలా చేసిన తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి , రాజ్యసభ మెంబర్ అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్సీ వెంకట్ బల్మూరు , అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి , ప్లానింగ్ కమిషన్ స్టేట్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి , ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్ ,తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ , ఉపాధ్యక్షులు ఆంక్ష రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్ ఐ శ్రీకాంత్


సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి8(ప్రభాత ఉదయం)యువత, ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని గద్వాల్ సీఐ టి.శ్రీను అన్నారు. బుధవారం గద్వాల రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గద్వాల మండలం పూడూరు గ్రామంలోసైబర్ నేరాలు, సైబర్ భద్రతపై జాగృతి దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమాని నిర్వహించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యమన్నారు. తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ జాగృత దివస్ కార్యక్రమం ద్వారా సైబర్ భద్రతతోపాటు, సైబర్ నేరాలపై అవగాహన నివారణ కార్యక్రమాలు, బాల్య వివాహాలు, మహిళలపై లైంగికవేధింపులు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గద్వాల సీఐ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్లు వచ్చాయన్నారు. ఇప్పుడు సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ ఉన్నదని, దీనికి రెట్టింపుగా సైబర్ నేరగాళ్ల సంఖ్య కూడా పెరుగుతున్నదన్నారు. ఏదో ఒక లింక్ పంపించి, ఆశ చూపడంతో అమాయక ప్రజలు వారి ఉచ్చులో పడి నిలువునా దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. అవగాహనతోనే సైబర్ నేరాలను నివారించే అవకాశం ఉన్నదన్నారు. ఓటీపీ, సీవీవీ నెంబర్లు, పాస్వర్డ్ ఎవ్వరికి తెలియజేయరాదన్నారు. బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల రూరల్ పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


రేషన్ బియ్యంతో ఉన్న ఆటో

# ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

బుద్వేల్, జనవరి8(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు బుధవారం పీడీపీ చౌరస్తాలో ఆరు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రెండు వాహనాలలో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగించారు.


ఉస్మాన్ హుస్సేన్

# హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

బుద్వేల్, జనవరి8(ప్రభాత ఉదయం) : చింతల్మెట్ బారా ఇమామ్ దర్గా ప్రాంతంలో 2014లో ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో బాలాపూర్ పహడీషరీఫ్ ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ ఉస్మాన్ హుస్సేన్ అలియాస్ మెంటల్ ఉస్మాన్ (34) కు రంగారెడ్డి జిల్లా కోర్టు జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమాన విదిస్తు బుధవారం తీర్పు వెల్లడి చేసిందని అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకట రామిరెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా నాల్గవ ఏడీజే న్యాయ స్థానం జడ్జీ డాక్టర్ జె.కవిత ఈ తీర్పును వెలువరించారన్నారు. బాలాపూర్ ప్రాంతానికి చెందిన పిక్ పాకెటర్లుగా ఉన్న ఉస్మాన్ హుస్సేన్ తో పాటు అజహర్, జుబేర్, షఫీలు దొంగతనం చేయగా వచ్చిన డబ్బును పంచుకునే సమయంలో హాజీ (34) అనే సహచరున్ని చింతలెమెట్ కు పిలిపించి హత్య చేస్తారన్నారు. ఆ కేసులో నిందితులుగా ఉన్న వారిలో అజహర్ మరణించగా, ప్రస్తుతం ఉస్మాన్ హుస్సేన్ కు జీవిత ఖైదు శిక్ష పడిందని, మరో ఇద్దరు జుబేర్, షఫీ లపై విచారణ కొనసాగుతుందన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ సంతోష్



హాస్పిటల్లో వైద్య సేవల పట్టికలను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్



మహిళా రోగితో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి8(ప్రభాత ఉదయం)ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు. బుధవారం అయిజ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జనరల్ వార్డ్,ఫార్మసీ, ల్యాబ్ వంటి విభాగాలను తనిఖీ చేసి, ఆసుపత్రి సేవలు, ప్రసవాల సంఖ్య, సీజనల్ వ్యాధుల నియంత్రణ, రిఫరల్ రిజిస్టర్, ప్రతిరోజు నమోదవుతున్న ఔట్‌పేషెంట్ల వివరాలు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్ర సిబ్బందితో సమావేశమై రోగులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రి వసతులు, వైద్య పరికరాలను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రక్తపరీక్షలు, మూత్ర పరీక్షలు, ఇతర పరీక్షలను వేగంగా పూర్తి చేసి తక్షణ రోగనిర్ణయం చేయాలని ఆదేశించారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో అవసరమైతే గద్వాల జిల్లా ఆసుపత్రికి రిఫరల్ అందించాలని తెలిపారు. ఔట్ పేషెంట్లకు సమగ్ర వైద్య సేవలు అందించడంతో పాటు, అన్ని చెక్‌అప్లు వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో నీటి సమస్యతో పాటు చిన్న చిన్న పనులన్ని కూడా వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అదనపు 30 పడకల వార్డు నిర్మాణ పనులను పరిశీలించి, పెండింగ్ పనులపై అధికారుల నుంచి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అవసరమైన ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం ఐజా నుంచి అలంపూర్ చౌరస్తా రహదారి పరిస్థితిని పరిశీలించారు. రహదారి మరమ్మతులు వెంటనే చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని, పనులను పూర్తి చేసేలా పరిశీలన నిర్వహించాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డి.ఎం.హెచ్.ఓ సిద్దప్ప, డాక్టర్ విష్ణు, టి.ఎస్.ఎం.ఐ.డి.సి ఈ.ఈ జైపాల్ రెడ్డి, రహీముద్దీన్, ఆర్ అండ్ బీ ఈఈ ప్రగతి, కిరణ్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

# టిడిపి పార్టీ దిమ్మెను ధ్వంసం చేసి జెండాను ఎత్తుకెళ్లిన దుండగులను వెంటనే శిక్షించాలి

కూకట్‌పల్లి,జనవరి 8 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ ధనలక్ష్మి సెంటర్ లో ఉన్న టిడిపి పార్టీ దిమ్మకు ఉన్న జెండా కర్రను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి జెండా కర్రను ఎత్తుకొని వెళ్లారు. విషయం తెలిసిన వెంటనే టిడిపి స్థానిక నాయకులు అక్కడకు చేరుకొని దిమ్మ పరిసరాలను పరిశీలించారు. ఈ విషయమై కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ కి వెళ్లి సీఐ కి జరిగిన విషయం వివరించి ఫిర్యాదు చెయ్యడం చేశారు. వెంటనే సీఐ స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని దుండగులకు తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి సుహాసిని, యువసేన అధ్యక్షులు హరి సురేష్ బాబు, మాజీ ఐటీడీపీ ఉపాదక్ష్యులు నిమ్మగడ్డ అరూప్, అట్లూరి దీపక్, సీనియర్ నాయకులు చందర్ రావు, కొడాలి రవి, చెరుకూరి రవి, సత్తార్, ఆలం శివ, వీరబాబు, కొల్లూరి శ్రీనివాస్, కోటేశ్వర రావు, వెంకట్, మొరంపూడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.




ధరూర్‌లో అపోలో ఫార్మసీ కేంద్రాన్ని ప్రారంభించిన డిజిఎం చరణ్ కుమార్ గౌడ్

# గ్రామీణ ప్రాంతంలో ప్రజలందరికీ ఆరోగ్యానికి అవసరమైన ఫార్మసీ సేవలు

### అపోలో ఫార్మసీ డిజిఎం చరణ్ కుమార్ గౌడ్

### ధరూర్‌లో అపోలో ఫార్మసీ సేవలు ప్రారంభం

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి8(ప్రభాత ఉదయం)ధరూర్ మండల కేంద్రంలోని కేవిఆర్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన అపోలో ఫార్మసీ సేవలు బుధవారం ప్రారంభమయ్యాయి. అపోలో ఫార్మసీ సేవలను భవన యజమాని వెంకటమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అపోలో ఫార్మసీ డిజిఎం చరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతంలో ప్రజలందరికీ ఆరోగ్యానికి అవసరమైన ఫార్మసీ సేవలను ధరూర్ లో అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ధరూర్ అపోలో ఫార్మసీ సేవలు ఉదయం 7 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. ఫార్మసీ సేవలు, మందుల డెలివరీ కోసం ధరూర్ అపోలో ఫార్మసీ సెంటర్ ను సంప్రదించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో అపోలో ఫార్మసీ మేనేజర్స్ రామ్ కుమార్, లోకల్ మేనేజర్ చక్రవర్ధన్ రెడ్డి, అపోలో ఫార్మసీ సిబ్బంది పాల్గొన్నారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ అల్దాస్ జానయ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏఐఎస్సీఆర్పీ జాతీయ అధ్యక్షుడు దళితరత్న రాజు వస్తాద్

# జానయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జాతీయ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ విద్యావిభాగం ప్రతినిధులు

రాజేంద్రనగర్,జనవరి 08,(ప్రభాత ఉదయం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఏ.జానయ్యకు జాతీయ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ విద్యావిభాగం సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం విశ్వవిద్యాలయ అధికారుల నియామకంలో ఎస్సీలకు రెండు పోస్టులు ఇవ్వాలని కోరారు.ఈ మేరకు ఆయన నియామకంలో ఎస్సీలకు రెండు పోస్టులు వచ్చేలా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్సీఆర్పీ జాతీయ అధ్యక్షుడు దళితరత్న రాజు ఉస్తాద్,జాతీయ విద్యా విభాగం జాతీయ అధ్యక్షుడు దళిత రత్న పచ్చ శ్రీనివాస్,జాతీయ ప్రధాన కార్యదర్శి దళిత రత్న డాక్టర్ వేము వందనం,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి,దళిత రత్న ఎం.సాయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తా

### మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్

కూకట్‌పల్లి,జనవరి 8 (ప్రభాత ఉదయం) నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా నియమించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి, జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబ కి, మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు కి గంగుల అంజలి యాదవ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గంగుల అంజలి యాదవ్ మాట్లాడుతూ పార్టీకి అంకిత భావంతో, నిబద్ధతతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు. పార్టీ కార్యక్రమాలు ఇదే స్థాయిలో తాము కష్టపడి చేస్తామని, మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలోకి తీసుకెళ్తు, ప్రజల్ని చైతన్యవంతం చేస్తామని, ప్రతి క్షణం ప్రజల కోసం పనిచేస్తూ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు.

# ట్రాక్టర్ ట్రాలీ టైరు కిందపడి బాలిక మృతి



గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి8 (ప్రభాత ఉదయం)ట్రాక్టర్ ట్రాలీ కింద పడి బాలిక మృతి చెందిన సంఘటన గట్టు మండలం తుమ్మలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే బోయ సంధ్య కూతరు రిషిక (04) మంగళవారం మద్యాహ్నం తన ఇంటి సమీపంలో గల రోడ్డు పక్కన ఆడుకుంటుంది. గ్రామానికి చెందిన బోయ సత్తెమ్మ ఇంటి నిర్మాణం కోసం ఇటుకల దింపడానికి వచ్చిన ట్రాక్టర్ ను డ్రైవర్ అతివేగంగా నడపడటంతో ట్రాక్టర్ ట్రాలి టైర్ కింద చిన్నారి రిషిక పడి, తలకు బలమైన గాయాలై సంఘటన స్థలంలో మృతి చెందింది. చిన్నారి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చిన్నారి తల్లి బోయ సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కేటి మల్లేష్ తెలిపారు.



ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి

# హైదరాబాద్ నగరాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట

### బాలానగర్ డివిజన్ అభివృద్ధే మాకు ముఖ్యం...

### ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...

కూకట్‌పల్లి,జనవరి 8 (ప్రభాత ఉదయం) నగరాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ వద్ద ఏర్పాటు చేయనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి స్థలాన్ని హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ పరిశీలించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అయ్యేంతవరకు బాలానగర్ ప్రాంతవాసులు ఫతేనగర్ డివిజన్ కు సంబంధించిన హిందూ స్మశాన వాటికలోకి వెళ్లడానికి రోడ్డు మధ్యలో ఇబ్బందులు ఎదురవుతున్న కారణంగా అక్కడ మనుషుల రాకపోకలకు డివైడర్ గేట్ ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. పక్కనే ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు గ్రీనర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని అన్నారు. సాయి నగర్ నుండి బొజ్జయి కళ్యాణ మండపం వరకు అసంపూర్తిగా మిగిలిపోయిన నాలా రిటైనింగ్ వాల్ బెడ్ పనులను చేపట్టేందుకు ప్రతిపాదన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ లక్ష్మయ్య ,డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషరీస్ కమిటీ వైస్ ఛైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్, బందీగా బలనర్సింహ, మాదరి శ్రీనివాస్, ముక్తార్ అహ్మద్, కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్, రవిగౌడ్, కుమార్, సదాగౌడ్, వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, జనవరి8 (ప్రభాత ఉదయం)మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు.బుధవారం అయిజ మున్సిపాల్టీలో వివిధ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని పెండింగ్ పనులను నాణ్యతతో కూడిన విధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెద్దవాగుపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను పరిశీలించి, అంబేద్కర్ చౌక్ నుండి ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్-వెజ్ మార్కెట్‌కి నేరుగా వెళ్లే రహదారిని మూసివేసి ట్రాఫిక్ కోసం డివైడర్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.ప్రజలకు రాకపోకలో ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్-వెజ్ మార్కెట్ పనుల పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. మార్కెట్‌కి అనుబంధంగా ఉండే ప్రవేశ రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. గద్వాల నుంచి ఐజా వరకు రోడ్డు మరమ్మతులు పరిశీలించి,రోడ్డు పనుల నాణ్యతను పరిశీలించారు. గద్వాల,ఐజా మునిసిపాలిటీలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రహదారలు, సీసీ రోడ్డు పనుల ప్రస్తుత స్థితిని చూసి,ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు.కాంట్రాక్టర్లు పనులను సమాంతరంగా వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గద్వాల,ఐజా ప్రవేశదారుల వద్ద ఉన్న రహదారి పనులను ప్రాధాన్యంగా తీసుకుని వెంటనే పూర్తిచేయాలని సూచించారు.ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిప్సల్ ఛైర్మన్ చిన్న దేవన్న, మున్సిపల్ కమీషనర్ రాజయ్య,ఆర్అండ్‌బీ ఈఈ ప్రగతి, కిరణ్ కుమార్,ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608